## రోశయ్యకు అరుదైన గౌరవం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత:ఎంపి డికె అరుణ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 187 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 04 జులై 2025







## పెట్టుబడుల ఆకర్శణలో ముందున్న

# తెలంగాణ

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నా మన్నారు. మహేశ్వరం లో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరి స్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై

మిగతావి 2లో

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత

# పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని..

మిగతావి 2లో

## హైదరాబాద్ చేరుకున్న

# ఏఐసీసీ చీఫ్

- ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్ మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో

మిగతావి 2లో



## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం

మిగతావి 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక

## పదేళ్లపాటు బిసిలు

# యాదికి లేరా..?

- ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు



**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిం దా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై

మిగతావి 2లో

## బిసి రిజర్వేషన్ల కోసం


# ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విష యంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని,

మిగతావి 2లో



## గ్రూప్ వన్‌లో అవకతవకలపై

# పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ వాదనలు విని విచారణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,3(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం

మిగతావి 2లో

## విలేకరి మాడ నర్సయ్యను పరామర్శించిన టిడబ్ల్యూజేఫ్ నేతలు



**హనుమకొండ, జూలై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటివల ప్రమాదవశాత్తు గాయపడిన హనుమకొండ టివి-5 విలేఖరి మాడ నర్సయ్యను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందినట్లు తెలిపారు. వారి చేయి విరగడంతో డాక్టర్లు ఆపరేషన్ చేశారని, ఆయన ప్రస్తుతం హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశాభావం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా పరిగణి స్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## రోశయ్యకు అరుదైన గౌరవం

**● ఆయన జయంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహిస్తున్నాం ● 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యదే జయంతి ● సందేశంలో సిఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన్ను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రె స్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని కొనియాడారు. రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని సిఎం పేర్కొన్నారు. రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నా వివాదరహితుడిగా పేరు పొందారని సిఎం అన్నారు. సమైక్య ఏపికి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ మృతి



**సిద్దిపేట,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

**● చికిత్స కోసం యశోదాలో చేరిక**




**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్ కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

(మొదటి పేజీ తరువాయి)

ఎపి సిఎం చంద్రబాబు నాయుడును ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోకో విజయవంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎంను ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశా రని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## పైరసీపై కఠిన చర్యలు

**హైదరాబాద్,3(పీసీడబ్ల్యూ న్యూస్):** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లైన్ అనుమతుల ప్రొసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత:ఎంపి డికె అరుణ



**హైదరాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో యూరియా కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు.రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్ సంఘాల్లో ఎరువులు నిల్వ వేసి బ్లాక్ మార్కెట్‌కు తిప్పడంపై ఆరోపణలు రావడం ఈ పరిస్థితికి నిదర్శనం. అసలు సమస్య రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. కానీ దాన్ని కప్పిపుచ్చుకు నేందుకు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేయడం అనైతిక చర్యగా ఆమె అభివర్ణించారు.

## రేపు ఎల్బి స్టేడియంలో జరిగే జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్ !!! సభను విజయవంతం చేయాలి

● జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**జమ్మికుంట,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అంబాల రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో,రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దళిత బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితలకు బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తున్నారు కేంద్రం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది మరియు బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పోటీ చేసే అభ్యర్థులకు 42% రిజర్వేషన్ అవకాశం కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నమూన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే...





**శంకరపట్నం,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇంటిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. పదేళ్లలో ఇళ్లు ఇవ్వలేని వారు కూడా ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇళ్ల మంజూరు ఎలాంటి వివక్షత చూపించడం లేదని, రాజకీయాలకు అతీతంగా ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 500 మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు పొందిన ఓ గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడిని ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి ఆశయాల సాధన కోసం ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ , ఎమ్మార్వో సురేఖ, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి గౌడ్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. **గుడి ముఖ ద్వారానికి భూమి పూజ** శంకరపట్నం మండలం కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో నూతనంగా నిర్మించబోయే ముఖద్వారానికి భూమి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేశారు. ఈ ముఖద్వార నిర్మాణ దాతలు తాండ్ర నిర్మల, శంకర్ బాబు లను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.

## చెత్త వేయకుండా చర్యలు తీసుకోండి...

● మున్సిపల్ కమిషనర్‌కు బీజేవైఎం నేత దేవరకొండ అజయ్ వినతి...

**కరీంనగర్,జూలై3(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బైపాస్ రోడ్ బొమ్మకల్ (కృష్ణానగర్) ప్రాంతంలో ఇళ్ల మధ్యనే నగరంలోని చెత్త ను వేస్తూ, మరో డంపింగ్ యార్డ్ లా కృష్ణానగర్ ను తయారు చేస్తున్నారని, ఇక్కడి ప్రాంతంలో చెత్తను వేయకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం రోజున బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా నగర పాలక సంస్థ కు చెందిన ట్రాక్టర్లు చెత్త ను తీసుకువచ్చి కృష్ణ నగర్ లో వేస్తున్నారని తెలిపారు. బైపాస్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ మాదిరిగా ఇక్కడి కృష్ణానగర్ ప్రాంతం కూడా డంపింగ్ యార్డ్ మాదిరిగా తయారయ్యే అవకాశం ఉందన్నారు. చెత్తను ఇక్కడి ప్రాంతంలో వేయడంతో కృష్ణానగర్ తో పాటు హౌసింగ్ బోర్డ్, మధుర నగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, విజయనగర్ కాలనీ లాంటి అనేక ప్రాంతాలలోని సుమారు 1000 కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న చెత్త వల్ల దుర్వాసన వస్తుందని, అలాగే కాల్చడంతో దట్టమైన పొగలతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకే కృష్ణానగర్ ఇళ్ల మధ్యలో వేస్తున్న చెత్తను వెంటనే ఆపించడానికి మున్సిపల్ కమిషనర్, అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇకపై కృష్ణానగర్లో చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## కార్మికుల హక్కుల పరిరక్షణకై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నండి..

● జిపి కార్మికుల సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




**గార్ల, జులై 3 (పిసీడబ్ల్యూ న్యూస్):** కార్మీకులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. స్దానిక సిఐటియు కార్యాలయం లో బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల సదస్సులో పాల్గొని మాట్లాడారు.దేశంలో బిజెపి పార్టీ మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల చట్టాలకు తూట్లు పొడుస్తూ బహుళ జాతి కంపెనీ లకు ప్రయోజనాలు చేకూర్చుతున్నారని మండి పడ్డారు.దేశంలో,రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాల రాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కార్మికుల చట్టాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి,జివో 51ను సవరించి, జివో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ ల పరిష్కరం కోసం జరిగే సమ్మెలో కార్మికలోకం పాల్గొనాలని కోరారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట.ఉపేందర్, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్,మండల నాయకులు పి.దాస్,దస్తాగిరి,పి.రమేష్,భద్రు,వీరాస్వామి, అశోక్, ఉన్నారు.

## బండి రాజు భౌతికాయానికి పూల మాలలు వేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



**కురవి, జులై 03(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల బిఆర్ఎస్ నాయకులు బండి యతిరాజ్ సోదరుడు రాజు రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించగా ఈ విషయాన్ని తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ గురువారం రోజున వారి స్వగ్రామమైన కందికొండ గ్రామంలో వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వీరి వెంట బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,మాజీ వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న, సీరోల్ మాజీ ఎంపీటీసీ భోజ్యా నాయక్,యూత్ మండల అధ్యక్షుడు బానోత్ రమేష్, బిఆర్ఎస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రాము,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్, బిఆర్ఎస్ నాయకులు గాడిపల్లి రాములు, బండి మాధవ్, ఉప్పలయ్య ,బాబురావు,బొడ్డు రమేష్,మాజీ సర్పంచ్ దల్సింగ్ నాయక్,వెంకటేశ్వర్లు,వెంకన్న, స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## జూపాకలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**హుజురాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో గురువారం నాడు జీవిజయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. శంకర కంటి ఆసుపత్రి, జయన్న ఫౌండేషన్ (గుడిపాటి సరిత–జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో), మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి.ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత మాట్లాడుతూ, శిబిరంలో గ్రామంలోని ప్రజలందరికీ సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు.నేత్ర శస్త్రచికిత్సలు అవసరమైన రోగులను గుర్తించి, వారికి హైదరాబాద్‌లో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. అంతేకాకుండా, శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా మందులను అందజేశారు. జయన్న ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఖర్గే బహిరంగ సభకు కలిసి కట్టుగా తరలి వెళ్దాం...

● సన్నాహాక సమావేశం ఏర్పాటు చేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళాలని సుడా చైర్మన్ పిలుపునిచ్చారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి సెల్స్ అధ్యక్షులు డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులమంతా కలిసి కట్టుగా ఈ బహిరంగ సభకు తరలి వెళ్ళాలని బహిరంగ సభలో నాయకులు ఇచ్చిన సందేశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.అందరం ఎవరికి వారు ఏర్పాట్లు చేసుకున్నా అందరం కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండే తరలి వెళ్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,పంజాల స్వామి గౌడ్,మూల జైపాల్,కల్వల రాంచందర్,ఎండి చాంద్, నేహాల్,రమణారెడ్డి,మేకల నర్సయ్య,దండి రవీందర్,వరాల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అందించిన ఎస్సై శ్రవణ్ కుమార్



**చిట్యాల, జులై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన కట్కూరి కుమార్. అలాగేచల్లగరిగే గ్రామానికి చెందిన పురాణం అఖిల ఫోన్ పోగొట్టుకొని చిట్యాల పీఎస్ లో ఎస్సై శ్రవణ్ కుమార్ గారికి దరఖాస్తు ఇవ్వగా. వెంటనే స్పందించి అట్టి మొబైల్ గురించి తన సిబ్బందితో సీఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ చేపించి అట్టి మొబైల్ గుర్తించి సదురు బాధితులకు అందించడం జరిగింది.

## టీచర్ కర్ర వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు పెంపకం









**గంగాధర,జూలై 3 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో ఈరోజుభూమి కోతను అరికట్టడం ప్రాజెక్ట్ లో భాగంగా జెడ్పిహెచ్ఎస్ రాగంపేట 7వ తరగతి విద్యార్థులు ఎస్సారెస్పీ ఉప కాల్వ సమీపంలో బృహత్తర మొక్కల పెంపకాన్ని ఈ రోజు సి చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ గా కర్ర వెంకటరాం రెడ్డి ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు చెట్ల పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## వర్షాకాలం సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల ప్రజలందరూ వర్షాకాలం సందర్భంగా ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని వర్షాలు కురుస్తున్న సమయంలో కరెంటు స్తంభాల దగ్గరకు వెళ్లకూడదని.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అలాగే ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయి కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గడిచిన కొన్ని రోజులుగా పీఎం కిసాన్ ఏపీకే ఫైల్ ద్వారా చాలా మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గమనించగలరు తెలిపారు సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 అని నెంబర్ కి ఫోన్ చేస్తే కట్ అయిన అమౌంటు హోల్డ్ చేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు, యువత డ్రగ్స్. గంజాయి జోలికి పోకూడదని, పోయి వారి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదు అని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, విక్రయించిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తెలుపాలని వారి వివరాలు గొప్పగా ఉంచబడతాయని ఎస్సై శ్రావణ్ కుమార్ .తెలిపారు.

# సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**



**బయ్యారం జూలై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** సిపిఐ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను విడుదల చేయడగం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కర పత్రాలు ఆవిశ్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగం అంతా సంక్షోభంలో ఉన్నదని అన్నారు. పెండింగులో ఉన్న రుణమాఫి పైసలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, నాదెండ్ల పద్మ,గంగరభోయిన రాజు, కలింగ రెడ్డి,మందనపు రాజు,శ్రీను,బిచ్చా, పాల్గొన్నారు

# మెడికల్ రిప్‌ల హక్కులను కాపాడాలి...

**- బిఎంఎస్ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ ....**



**కరీంనగర్,జూలై(పీసీడబ్ల్యూ న్యూస్):** మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బి.ఎం.ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి, కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. బి ఎం ఎస్ ఆర్ ఏ కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్ లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఫార్మా కంపెనీల ఆగడాలను అరికట్టే విధంగా చట్ట పరమైన నియమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**గంగాధర, జులై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లోతేదీ 30/06/2025 రోజున గంగాధర మండలం మధుర నగర్ గ్రామ శివారులోని శుభమస్తు ఫంక్షన్ హాల్ దగ్గర కోనాపూర్ గ్రామం, సారంగాపూర్ మండలం జగిత్యాల జిల్లాకు చెందిన వేముల రవి లచ్చం, వయసు 42 సంవత్సరాలు అనే వ్యక్తి తన కొడుకు మరియు తన తమ్ముడు తో కలిసి కరీంనగర్ నుండి జగిత్యాల వైపు ద్విచక్ర వాహనం (TS 21F 0742) పై వెళ్తుండగా మార్గమధ్యలో మధురానగర్ శివారులో శుభమస్తు ఫంక్షన్ హాల్ దగ్గర కరీంనగర్2 డిపో కి చెందిన ఎలక్ట్రిక్ బస్సు (TG 02T 1770) నంబర్ గా గల బస్సు కరీంనగర్ నుండి జగిత్యాల వైపు వెళ్తూ ద్విచక్ర వాహనాన్ని సైడ్ నుండి ఢీకొట్టగా బైక్ పైన ఉన్న ముగ్గురు వ్యక్తులు కింద పడగా వెనకాల కూర్చున్న రవికి తీవ్ర రక్త గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న అనగా 02/07/2025 రోజున రాత్రి 8 గంటలకు మరణించినట్లు అతని తండ్రి వేముల లచ్చం, కోనాపూర్ సారంగాపూర్, ఫిర్యాదు చేయగా బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు.

# హుజరాబాద్ ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు సువర్ణావకాశం: 170 సీట్లు ఖాళీ!

**● వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్**



**హుజరాబాద్, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజరాబాద్‌లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. మొత్తం 200 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం 30 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 170 సీట్లు అందుబా టులో ఉన్నాయని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ గురువారం ఒక ప్రతిక ప్రకటనలో తెలియ జేశారు. ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బీసీ విద్యార్థులకు 20 సీట్లు, ఓసీ విద్యార్థులకు 3 సీట్లు కేటాయించబడ్డాయి. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొ ని, నాణ్యమైన వసతి సౌకర్యా లతో కూడిన విద్యను పొందా లని ఆయన పిలుపునిచ్చారు. అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థుల సంక్షేమం ఈ వసతి గృహం విద్యార్థులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, వారి చదువుకు మరియు వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోం ది. హాస్టల్‌లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా వేడి నీటిని పొందవచ్చు. పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటి పండ్ల ను అందిస్తున్నారు. అంతే కాకుండా, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్ అందిస్తున్నామని వసతి గృహం సంక్షేమ అధికారి తెలిపారు. ఆధునిక విద్యకు అవసరమైన కంప్యూటర్ సౌకర్యం వసతి గృహంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, పరిశోధనలు మరియు ఆన్‌లైన్ తరగతుల కోసం దీనిని ఉపయోగించు కోవచ్చు. విజ్ఞానాన్ని పెంపొం దించుకో వడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందు బాటులో ఉంచబడ్డాయి. పరిశుభ్రమైన తాగునీటి కోసం మినరల్ వాటర్ సౌకర్యం కూడా కల్పించారు. వీటన్నిటితో పాటు, విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం. ఇది విద్యార్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, వారికి స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తక్షణమే వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్‌ను 9603880421 నంబర్‌కు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఇది ఒక చక్కటి వేదిక అని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుమన్ పునరుద్ఘాటించారు.

# కాలువల మరమ్మత్తులకు శంకుస్థాపన...

**● కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**బయ్యారం,జులై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో పెద్ద చెరువు పంట కాలువల మరమ్మతులకు ఓ ఎండి నిధుల కింద 35 లక్షలతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 21 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 19,మొత్తం 40 మంది లబ్ధిదారులకు 27 లక్షల 16 వేల 936 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం బిగ్ టీవీ రిపోర్టర్ పిల్లల నరసింహారావు ను పరామర్శించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో విజయ లక్ష్మి,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**చిట్యాల, జులై 3(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, చిట్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాదులోని ఎల్.బీ స్టేడియం లో నిర్వహించ తలపెట్టిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి వెయ్యి మందికి తగ్గకుండా రావాలని సూచించారు. ఈ సమ్మేళనానికి మల్లికార్జున ఖర్గే పాటు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారుఈ సమావేశాల్లో చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి . వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి. జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ. జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య. జిల్లా కార్యదర్శి రాయకొమురు మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచి రత్నాకర్ రెడ్డి.పలువురు కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తీరిన ప్రభుత్వ మెడికల్ విద్యార్థుల కష్టాలు...

**● మంత్రి పొన్నం ప్రోద్బలంతో విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న యువనేత జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్.. ● తమ సమస్యలను పరిష్కరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్కి, ప్రత్యేక చొరవ చూపిన ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్‌కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు...**



**కరీంనగర్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఆర్టిఏ మెంబర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ ఇటీవల కొత్తపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా హాస్టల్ మేస్ కాంట్రాక్టర్ను మార్చాలని మరియు కళాశాల విద్యార్థుల కోసం TGSRTC రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అధిక వేగంతో వెళ్తున్న వాహనాల రాకపోకల నియంత్రణ కోసం భారీకేట్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల నుండి వచ్చిన వినతులపై స్పందించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ సమస్యల పరిష్కారం కోసం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పడాల రాహుల్ నేతృత్వంలో సమస్యలపై అధ్యయనం చేసి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది ఈ మేరకు కళాశాల మెస్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు పట్ల అధికారులతో మాట్లాడి నేడు హాస్టల్ మెస్ కాంట్రాక్టర్ను మార్చడంతో పాటు విద్యార్థులకు న్యాయమైన ఆరోగ్యకరమైన భోజనం అందించే విధంగా ఏర్పాటు చేసినారు. అలాగే TGSRTC రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కళాశాల విద్యార్థులు చేసిన విజ్ఞప్తి మేరకు TGSRTC ఆర్.ఎమ్ రాజు గారిని సంప్రదించి నేడు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు అధిక వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలను నియంత్రించేందుకు గాను పోలీస్ కమిషనర్ ని సంప్రదించి కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థుల సమక్షంలో భారీ కేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. నేషనల్ డాక్టర్స్ డే రోజు జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొన్న జిల్లా RTA మెంబెర్ పడాల రాహుల్ వైద్య కళాశాల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్లడం జరిగింది అని చెప్పారు, ప్రభుత్వం తో చర్చించి మిగతా సమస్యలు నూతన హాస్టల్, అకాడమిక్ భవనం, రానున్న అకాడమిక్ ఇయర్ లో వచ్చే విద్యార్థుల కొరకు గోడౌన్ ను ఆధునాకరించి అందు బాటులో తీసుకురావాలి అని కోరారుఅకాడమిక్ భవనం కంటే ముందుగా హాస్టల్ భవన నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని, అలా చేయడం ద్వారా విద్యార్థులకు రవాణా సమస్య, మేస్ సమస్య, హాస్టల్ సమస్య శాశ్వతముగా పరిష్కారం అవుతుంది అని కలెక్టర్ ని కోరినామన్నారు. అలాగే నూతన ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలి అని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని కోరం అని అన్నారు. త్వరలోనే విద్యార్థులతో కూడిన డెలిగేషన్ తో కరీంనగర్ జిల్లా మంత్రి, రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ జన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల కృపా సాగర్, ప్రధాన కార్యదర్శి జప శ్రవణ్ రెడీ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్, NSUI నాయకులు సుఫియాన్ పాల్గొన్నారు.

# నానో యురియా వాడకంపై రైతులకు అవగాహన

**● మండల వ్యవసాయ అధికారి రాంజీ**



**బయ్యారం,జులై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో గురువారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నానో యురియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మాట్లాడుతు నానో సాంకేతికత ఎరువుల తయారీలో సరికొత్త విప్లవానికి నాంది పలికిందనీ పంటల సాగులో కీలకమైన యూరియా తయారీలో ఇపుడు నానో టెక్నాలజీ నూతన ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందనీ అన్నారు. బస్తాలో పట్టే ఎరువుని కేవలం అరచేతిలో పట్టుకునీ వెళ్లే బాటిల్లో నిక్షిప్తం చేసి రైతుల చెంతకు తీసుకొస్తున్నారన్నారు. యూరియాను గుళికల రూపంలో నుంచి ద్రవరూపంలోకి మార్చడం వల్ల జరిగే ప్రయోజనాలపై జరిగిన కసరత్తు తర్వాత అందుబాటులోకి వచ్చింది నానో యూరియా. అర లీటరు(500ఎంఎల్) బాటిళ్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. **రూ.240 నానో యురియా. ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం:** దీని ధర రూ.240. ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం. 45 కిలోల బస్తా తయారీకి రూ.1000లుపైగా ఖర్చవుతుండగా రూ.266.50కు రైతులకు విక్రయించి మిగిలిన మొత్తాన్ని కేంద్రం రాయితీగా అందిస్తోంది. ఈ నేపథ్యంలో యూరియా తయారీలో స్వయంసమృద్ధి సాధించేందుకు నానోయూరియాను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందనీ అన్నారు. నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని అవి నానోయూరియా రవాణా, నిల్వ సులభం. తయారీ తేదీ నుంచి ఏడాది పని చేస్తుంది. పంట ఉత్పాదకతను 8శాతం పెంచుతుంది. కొంత కాలవ్యవధిలో గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలను తగ్గించవచ్చునీ అన్నారు. ఈ కార్యక్రమం రైతులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమీషనర్‌కు శాలువాతో సన్మానం...

**● సుల్తానాబాద్ పట్టణ బిజెపి నాయకులు...**




**సుల్తానాబాద్:జులై03(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టీ.రమేష్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సుల్తానాబాద్ పట్టణంలోని బిజెపి నాయకులు. ఈ సందర్భముగా నూతన కమీషనర్ రమేష్ తో సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోనీ పలు వార్డ్ లలోని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి ప్రస్తుత రోజులు వానకాలం కావడం వలన ప్రజలకు కలిగే సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉండి మున్సిపాలిటీలోని అన్ని వార్డ్ లను పరిశుభ్రంగా ఉంచాలని కమీషనర్ ని కోరిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి చిట్టవేని సదయ్య, ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, కార్యదర్శి వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంది సాగు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**

**గన్నేరువరం,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరంలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లికంది సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద రైతులకు ఉచిత కంది విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కంది సాగు ప్రోత్సహించేందుకు రైతులకు ప్రభుత్వం ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేస్తున్నదని చెప్పారు. హైదరాబాద్‌లో కొత్తగా ఆవిష్కరించిన కంది వంగడం దేశ పప్పుదినుసుల రంగంలో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కొత్తరకం కంది సాగుతో పంట దిగుబడులు పెరుగుతాయని, తద్వారా రైతులకు అధిక రాబడి వస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మేలు రకం, నాణ్యమైన విత్తనాలతో సాగు చేయడం వల్ల ఆ పంటలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడాల్సిన



అవసరం ఉండదన్నారు. మోతాదుకు మించిన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పోలాలలో పంట మార్పిడితో, లాభదాయకమైన వివిధ రకాల పంటలను వేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించిన కంది సాగుతో రైతులకు అధిక లాభాలుంటాయని చెప్పారు. దిగుపడి పెరగడం వల్ల ఆదాయం అధికం వస్తుందన్నారు. కొత్తరకం కంది సాగుతో దిగుబడి పెరిగి రైతులు అదిక లాభాలు ఆర్జించవచ్చన్నారు. మార్కెట్ లో కందికి డిమాండ్ పెరుగుతోందని, అందుకు అనుగుణంగా కంది సాగు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ, ఒడిశా, కర్ణాటకలలో కొత్తరకం కంది వంగడంతో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా అద్భుత



ఫలితాలు వచ్చాయని చెప్పారు. దీనికి పెట్టుబడితో పాటు ఎరువులు, నీటి వినియోగం తక్కువని, దిగుబడి ఎక్కువని చెప్పారు. ఏడాదికి మూడు పంటలు వేయవచ్చుని. రైతులు అధిక లాభాలు తెచ్చిపెట్టే కందిసాగుపై మక్కువ చూపాలని భాగ్యలక్ష్మి కోరారు. యన చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి

**- తనిఖీ చేసిన కరీంనగర్ జిల్లా డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఏవో మొహమ్మద్ నజీముల్లా ఖాన్...**







**హుజురాబాద్,జులై3(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం లోని గల హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు కరీంనగర్ జిల్లా డి సి హెచ్ ఎన్ అధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఈరోజు హుజరాబాద్ ఏరియా హాస్పిటల్ కి తనిఖీ చేశారు మరియు హాస్పిటల్ యందు అక్కడున్న సదుపాయాల గురించి మరియు స్వయంగా అక్కడ ఉన్నటువంటి ప్రతి ఒక్క పేషంట్ల దగ్గరికి వెళ్లి వారి యొక్క ట్రీట్మెంట్ మరియు సీజన్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు వారి వెంట హుజురాబాద్ ఏరియా ఏవో నజుముల్లా ఖాన్ సూపర్డెంట్ నారాయణరెడ్డి హాస్పటల్ సిబ్బంది ఉన్నారు ఇట్టి కార్యక్రమంలోని హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకులు ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డారు...

**● ఆనాడే మేము చెప్పినం బిజెపి,బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.**

**● అందుకే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగినా ఆనాడు బిజెపి నోరు మెదపలేదు**

**● విచారణ జరిపించాలని సిటీ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు చేసిన నాయకులు..**

**కరీంనగర్,జూలై3(పీసీడబ్ల్యూ న్యూస్):** గత పాలకులు నగరంలో అభివృద్ధి పనుల పేర ప్రజాధనం దుర్వినియోగం చేశారని అంచనాలు విచ్చల విడిగా పెంచి అశాస్త్రీయంగా నాణ్యతా లోపంతో పనులు చేయడం వల్ల రెండు సంవత్సరాలు గడువక ముందే ఎక్కడికక్కడ ఊడి పోతున్నాయని వీటి మీద విచారణ జరిపించాలని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి



నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ స్మార్ట్ సిటీ పనులు మరియు కూడళ్ల సుందరీకరణ పనులలో నాణ్యత లోపిస్తుందని ధర్నాలు కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేస్తే బిజెపి మాత్రం ఒక్క రోజు కూడా నోరు మెదపలేదని అందుకే ఆరోజే మేము వీరిద్దరి మధ్య చీకటి ఒప్పందం ఉందని గుర్తించామని అదే నిజమైందని నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నగర అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా రాలేదని బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలోని స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా 159.24 కోట్లు విడుదల చేసిందని సిఎం అస్యూరెన్స్ పనులకు సంబంధించి ముప్పై రెండు కోట్లకు గ్రాంట్ ఇచ్చిందని పట్టణ ప్రగతికి సంబంధించిన రెండున్నర కోట్లు చెల్లించిందని బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తుందని రాబోయే రోజుల్లో బల్దియాపై కాంగ్రెస్ జండా ఎగురవేయడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,చర్ల పద్మ,కట్ల సతీష్,దన్నా సింగ్, ఖంరొద్దీన్,షబానా మహ్మద్, జ్యోతి రెడ్డి,ముల్కల కవిత,తిరుమల,హసీనా,కుర్ర పోచయ్య, సుదర్శన్,నెల్లి నరేష్, వంగల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

**- బిఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో మహా ధర్నా**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటేల్ గూడా కాలనీల్లో నివసిస్తున్న ప్రజానికానికి,మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును అన్యులకు దారాదత్తం చేయకండి. ఆరు సంవత్సరాలు ఓపిక పట్టారు కదా? ఒక ఆరు నెలలు ఓపిక పట్టండి. అన్ని సమస్యలు పరిష్కరించబడుతాయి పటేల్ గూడా కాలనీల సమస్యల పరిష్కారానికి సమాధానం చెప్పే విధంగా ఈ ధర్నాను విజయవంతం చేద్దాం! పోరాడితే పోయేది బానిస సంకెళ్లు మాత్రమే! ఐక్యమత్యంగా నిలుద్దాం మన హక్కులను కాపాడుకుందాంపటేల్ గూడా పరిధిలోని ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవ తరగతిలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ

**● మణి చందన ఫౌండేషన్ నిర్వాహకులు తగరం తిరుపతి**

**● ముఖ్య అతిథులుగా వి హర్షవర్ధన్ రెడ్డి**

**● మండలం తాసిల్దార్ పున్నం చందర్**

**● మండల విద్యాశాఖ అధికారి లచ్చిరాం నాయక్**

**సీరోల్ జూలై 03(పి.సి.డబ్ల్యూ న్యూస్ ):** జడ్పీహెచ్ఎస్ సీరోలు ఉన్నత పాఠశాల లో మణి చందన ఫౌండేషన్ నిర్వాహకులు తగరం తిరుపతి 2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్.పి.హెచ్.ఎస్ సీరోలు ప్రధానోపాధ్యాయురాలు బి. బంగారి మేడం అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సీరోలు గ్రామ పాఠశాల శ్రేయోభిలాషి వి హర్షవర్ధన్ రెడ్డి హాజరైనారు. ముఖ్య అతిథులుగా సిరోలు మండల విద్యాశాఖ అధికారి లచ్చిరాం నాయక్, సీరోల్ పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన మద్దూర్ ఎంఈఓ వరదరాజు సీరోల్ మండల రెవెన్యూ అధికారి పున్నం చందర్, పూర్వ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నా మనిచందన ఫౌండేషన్ నిర్వాహకులు తగరం తిరుపతి మాజీ సర్పంచులు తగరం గురువయ్య , నాగేశ్వరావు, జడ్.పి.హెచ్.ఎస్ సీరోలు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం సీరోల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు నగదును మనిచందన ఫౌండేషన్ నిర్వాహకులు తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి , ఎంఈఓ లచ్చిరాం, ఎమ్మార్వో పున్నం చందర్, తగరం తిరుపతయ్య సేవా తత్పరతను కొనియాడారు. అతిథులందరూ పాఠశాలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్. సీరోల్ పాఠశాల విద్యార్థులు ఆంగ్లంలో ఉపన్యసించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.









# భాషా,సాంస్కృతిక శాఖ అడ్వైసరీ కమిటీలో వికలాంగులకు స్థానం లేదా....?

**● అడ్వైసరి కమిటీలో వికలాంగుల పట్ల వివక్షత ఎందుకు...?**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిది, జూలై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 28 నాడు 20 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన భాషా సాంస్కృతిక శాఖ అడ్వైసరి కమిటీలో ఒక్క వికలాంగునికి స్థానం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రశ్నింస్తుంది. ప్రభుత్వ పథకాలు, సోషల్ డెవలప్మెంట్, సాంస్కృతిక అంశాలపై కృషి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అడ్వైసరి కమిటీ ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులలో కవులు, కళాకారులూ,రచయితలు వందలాది మంది ఉన్నారూ. వీరు ప్రభుత్వంకు కన్పించకపోవడం దురదృష్టకరం. వికలాంగుల పట్ల ప్రభుత్వమే వివక్షత చూపడన్ని తీవ్రంగాఖండిస్తున్నాం. సకలంగులతో పోటీ పడుతున్న వికలాంగ కవులు, కళాకారులూ,రచయితలు ఉన్నప్పటికీ ప్రభుత్వం వికలాంగుల ప్రతిభను గుర్తించకపోవడం వికలాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన భాషా సాంస్కృతిక శాఖ అడ్వైసరి కమిటీలో వికలాంగులకు స్థానం కల్పించాలని NPRD గౌరవాధ్యక్షులు టి. వరమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య, రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్ డిమాండ్ చేస్తున్నారు.



# వరంగల్ ప్రత్యేక ఫోక్సో కోర్టు పీపీగా గంప వెంకటరమణ నియామకం



**హనుమకొండ, జూలై 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ప్రత్యేక ఫోక్సో కోర్టు ప్రత్యేక పీపీగా వరంగల్ కు చెందిన గంప వెంకటరమణ నియామకం తెలంగాణ ప్రభుత్వం ఉత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. తన నియమాకానికి సహకరించిన మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర జిల్లా లీగల్ సెల్ నాయకులైన నీమ్మాని శేఖర్ రావు, సామంతుల శ్రీనివాస్ తీగల జీవన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫోక్సో బాధితులుగా సమస్యలను ఎదుర్కొంటున్న వారి పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని, నేరస్తులు ఎవరైనా శిక్షపడే వరకు తన బాధ్యత నెరవేరు స్తానని, ఈ మూడు సంవత్సరాల కాలం లో నిజాయితీ నిబద్ధతతో కూడిన బాధ్య తలు నెరవేరుస్తానని అన్నారు. అంతకుముందు అంతకు వరంగ ల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా పుష్పగుచ్చం తో అభినందించారు.

# హుజూరాబాద్‌లో వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలు

**- మొక్కుబడి తనిఖీలు, అంతులేని అనుమానాలు!**

**హుజూరాబాద్,జూలై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్‌లో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గురువారం నిర్వహించిన తనిఖీలు కేవలం మొక్కుబడిగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలకు సరిపడా సమయం ఉన్నా కేవలం రెండు మూడు గంటల్లోనే హడావుడిగా తనిఖీలు ముగించి వెనుదిరగడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అధికారుల చిత్తశుద్ధిని, పారదర్శకతను ప్రశ్నిస్తోందనీ పలువురు వ్యక్తం చేస్తున్నారు**ఒకే దుకాణంపై దృష్టి: ఎన్నో ప్రశ్నలు** అధికారులు ఇందిరామార్గ్‌లోని రాందేవ్ హోల్‌సేల్ షాపులో మాత్రమే తనిఖీలు చేపట్టారు. షాపులోని స్టాకును రిజిస్టర్‌తో పోల్చి చూశారు. తమకు అందిన ఫిర్యాదుల మేరకే ఈ తనిఖీలు చేశామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని సీటీవో కవిత, ఏసీటీవోలు శంకర్, ఎంఏ భారీ సహా ఇతర సిబ్బంది తెలిపారు.అయితే, పట్టణంలో ఐదారు "జీరో వ్యాపారం" చేసే దుకాణాలు ఉన్నప్పటికీ, రాందేవ్ దుకాణంపైనే దృష్టి సారించి, మిగతావాటిని వదిలేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాందేవ్ దుకాణంలో తనిఖీలు జరుగుతుండగానే, ఇతర జీరో వ్యాపార సంస్థల యజమానులు తమ షాపులకు తాళాలు వేసి వెళ్లిపోవడం అధికారుల వైఖరిని స్పష్టం చేస్తోంది. అక్రమ వ్యాపారాల గురించి అధికారులకు ముందే సమాచారం ఉందా అనే బలమైన సందేహాలకు ఇది దారితీస్తోంది. **పరోక్ష సహకారం, జీఎస్టీ లేని వ్యాపారం** తనిఖీకి వచ్చిన అధికారులు విలేకరులకు "వార్తలు






రాయవద్దంటూ" నిరుపయోగమైన సలహాలు ఇవ్వడం ఆలోచింపజేసింది. జీరో వ్యాపారం చేసేవారి గురించి తెలిసినా, వారు పట్టించుకోక వెళ్లారని కొందరు బహిరంగంగా ఆరోపిస్తు న్నారు. ఒకే షాపును నామమాత్రంగా తనిఖీ చేయడం అధికారుల చిత్తశుద్ధిపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. హుజూరాబాద్‌లోని అనేక కిరాణా, ప్లైవుడ్, ఎలక్ట్రికల్, ప్లంబర్, స్టీల్ రైలింగ్ షాపులు, ముఖ్యంగా రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు నిర్వహించే షాపులకుఎలాంటి జీఎస్టీ బిల్లులు లేకుండా, సాధారణ



కాగితాలపై వ్యాపారం చేస్తున్నాయి. ఇది ప్రభుత్వానికి భారీ పన్ను ఆదాయాన్ని నష్టం కలిగిస్తోంది. ఈ "తెల్లకాగితం" వ్యాపారంపై వాణిజ్య పన్నుల శాఖ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలనీ. ఇవి పన్నుల వ్యవస్థకు గండి కొట్టడమే కాకుండా, నిజాయితీగా పన్నులు చెల్లించేవారికి అన్యాయం చేస్తున్నాయి. ఫిర్యాదులు అందిన వాటిపైనే కాకుండా, విస్తృతంగా, పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.ప్రభుత్వ పారదర్శ కతపై ప్రశ్నలు జీఎస్టీ లేని కొన్ని షాపులు తనిఖీలు జరుగుతు న్నాయని తెలిసి తాళాలు వేసుకుని వెళ్లిపోవడాన్ని చూస్తుంటే, హుజూరాబాద్‌లో చాలా దుకాణాలు జీఎస్టీ లేకుండానే వ్యాపారం చేస్తున్నాయని మేధావులు చర్చిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారాలను అరికట్టడానికి ప్రభుత్వం మరింత పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం లేదా? లేకపోతే, ఈ మొక్కుబడి తనిఖీలతో నిజాయితీపరులు మరింత నష్టపోవడం ఖాయం. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే వారిపై నిక్కచ్చిగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందనీ పలువురు కోరుకుంటున్నారు

# కరీంనగర్‌ను ఐకాన్ లాగా తీర్చిదిద్దండి...

● బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచండి.. ● రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురండి.. ● ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపండి.. ● డంపు యార్డు సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించండి.. ● తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి.. ● తీగలగుట్టపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి.. ● కరీంనగర్లో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక దృష్టి సారించండి.. ● కలెక్టర్ చేపట్టిన వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రంలో మంచి పేరు.. ● కలెక్టర్ స్ఫూర్తితో విభిన్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతా.. ● పలు ప్రాంతాల్లో బుక్ నెస్ట్ పేరిట మినీ లైబ్రరీలు ఏర్పాటు చేస్తా.. ● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిసిన వెలిచాల రాజేందర్ రావు.. ● శాలువాతో ఘన సన్మానం.. పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన వెలిచాల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.. ● ప్రాధాన్యత ప్రకారం సమస్యలు పరిష్కరిస్తామని హామీ..



**కరీంనగర్ టౌన్, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెంచాలని, తద్వారా కరీంనగర్ ను ఒక ఐకాన్ లాగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జిల్లా కలెక్టర్ ను కోరారు. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో వచ్చి గురువారం కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. కరీంనగర్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై సుదీర్ఘంగా జిల్లా కలెక్టర్ తో చర్చించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. **కలెక్టర్ స్ఫూర్తితో వినూత్న కార్యక్రమాలు..**కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లాలో అనేక అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. జిల్లాలో విద్యా వైద్యం, మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. కలెక్టర్ చర్యల వల్ల ప్రభుత్వాసుపత్రిల్లో పనితీరు మెరుగుపడిందన్నారు. అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. అదేవిధంగా పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు,మంచి ఫలితాలు వస్తున్నాయని దీని అంతటికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవే కారణమని రాజేందర్ రావు పేర్కొన్నారు. మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని తాను వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నానని జిల్లా కలెక్టర్ ను వివరించారు. అమ్మ నాన్న వెలిచాల సరళ దేవి, వెలిచాల జగపతిరావు (సరల్ జగ్) పేరిట ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేశానని,



దీని ద్వారా వినూత్నమైన కార్యక్రమాలు చేపడతానని కలెక్టర్ దృష్టికి రాజేందర్ రావు తీసుకొచ్చారు.రొటీన్ కార్యక్రమాలకు భిన్నంగా చేపడతానని విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు బుక్ నెస్ట్ పేరిట ఒక కార్యక్రమాన్ని రూపొందించానని వివరించారు. పలుచోట్ల వివిధ అంశాలకు సంబంధించిన విద్యార్థులకు ఉపయోగపడే బుక్కులను బుక్ నెస్ట్ పేరిట అందుబాటులో ఉంచుతానని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులు పిల్లలు, పెద్దలు పుస్తక పఠనం అలవాటుగా మారుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. దీంతోపాటు అనేక రకమైన కార్యక్రమాలు చేపట్టేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నానని రాజేందర్రావు పేర్కొన్నారు. మీయొక్క ప్లానింగ్ అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ రాజేందర్ రావును అభినందించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే జిల్లా అధికారులను కలుస్తూ సమస్యలను వారు దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు.**సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్** కరీంనగర్లో ప్రజా సమస్యలను రాజేందర్ రావ్ ఆకట్టుకునే రీతిలో జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో సానుకూలంగా స్పందించారు. కరీంనగర్ లో సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని, ప్రాధాన్యత క్రమంగా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. బైపాస్ రోడ్ లో ఉన్న డంపు యార్డు సమస్య పరిష్కారానికి ఒక శాశ్వత పరిష్కారం కనుగొనే విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని కొద్ది రోజుల్లోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా విషయంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తగా వివరిస్తున్నామని, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎల్ ఎం డి రిజర్వాయర్లలోనూ తాగునీటికి సరిపడా నీరు పుష్కలంగా ఉందని, ప్రజలు కూడా ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. అదేవిధంగా పలు కాలనీల్లో వీధి దీపాల సమస్య ఉందని, వీటి పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. తీగలగుట్టపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి పనులను మరింత వేగవంతం చేస్తామని, ప్రజల ఇబ్బందులను తీరుస్తామని జిల్లా కలెక్టర్ రాజేందర్ రావు కు తెలిపారు. ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా చూస్తున్నామని రాజేందర్ రావు తెలిపారు. తన తండ్రి వెలిచాల జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా సుదీర్ఘకాలం పనిచేశారని గుర్తు చేశారు. రాజకీయంలో పేదల పక్షాన నిలిచారని, వారి గుండెల్లో జగపతిరావు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, కరీంనగర్ అభివృద్ధిలో జగపతిరావు కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ కు రాజేందర్ రావు వివరించారు. నాడు తన తండ్రి జగపతిరావు తాగునీటి సమస్య పరిష్కారానికి కరీంనగర్ నియోజకవర్గంలో ఊరికి ఒక మంచినీటి ట్యాంకు నిర్మించి తాగునీటి సమస్య పరిష్కరించారని పేర్కొన్నారు. అదేవిధంగా నగరంలో ఉజ్వల పార్కు సర్కస్ గ్రౌండ్, ప్రెస్ భవనం, దుర్షేడ్ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు ఈ ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారని గుర్తు చేశారు. తండ్రి జగపతిరావు స్ఫూర్తితోనే ప్రజలకు మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నానని వివరించారు. కరీంనగర్ లో ఉన్న అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్ తో రాజేందర్రావు సుదీర్ఘంగా చర్చించారు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆర్ష మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల నరసన్న, భూమా గౌడ్, కట్ల సతీష్, పడిశెట్టి భూమయ్య, మూల రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, ముద్దసాని క్రాంతి, కామ్ రెడ్డి రామిరెడ్డి కంకణాల అనిల్ కొలగాని అనిల్ పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, సాయినీ తిరుపతి గౌడ్ బట్టు వరప్రసాద్ పత్తెం మోహన్, పట్టెం లక్ష్మీనారాయణ, బండి సాయి కృష్ణ, కల్వాల రామచందర్, సరిల్ల రతన్ రాజు గండి శ్యామ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీ నగర్ డివిజన్‌లో యువకులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

**- పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని భారతినగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో జీ.హెచ్.ఎం.సి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ సొసైటీలకు చెందిన యువకులకు, సభ్యులకు ఆటలకు అవసరమైన క్రీడా సామగ్రిని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం. క్రీడల ద్వారా శారీరక ధృడతతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. భవిష్యత్తులో మరిన్ని క్రీడా అభివృద్ధికి తగిన ప్రోత్సాహం కల్పించేందుకు కృషి చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి..

**- ముగ్గురిపై హత్య యత్నం**
**కేసు నమోదు: ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, జులై 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో బిగ్ న్యూస్ చానల్ రిపోర్టర్ పిల్లల నరసింహారావు పై బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం నుండి గంధంపల్లి ప్రధాన రహదారి పై వెళుతుండగా మార్గమధ్యంలో అలిగేరి బ్రిడ్జి సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు టు వీలర్ వాహనం ఆపి దాడి చేయడంతో,తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ తిరుపతి విచారణ చేపట్టి దాడి చేసిన ముగ్గురిపై హత్య యత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సిరిపురం పాల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సిల్వేరు వెంకటయ్య




**రామన్నపేట జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** సిరిపురం పాల ఉత్పత్తి దారుల సంఘంలో జరిగిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి సిల్వేరు వెంకటయ్య నూతన ఛైర్మన్ గా ఎన్నిక కావడం జరిగింది . ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పాల రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘాన్ని లాభాల బాటలో పయనించేలా మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నూతన ఛైర్మన్ గా ఎన్నికైన వెంకటయ్యకు సిపిఎం నాయకులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ పాల సంఘం ఛైర్మన్‌లు తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



## చుక్కా రమేష్ మరణంపై నలుగురిపై పస్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**ములుగు జిల్లా, జూలై 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట్ మండల కేంద్రంలోని చల్వాయి గ్రామానికి చెందిన షట్టి విశాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన మనుమడు చుక్కా రమేష్ వయసు 29 సంవత్సరాలు చల్వాయి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు చల్వాయి సమాచారం అనే వాట్సాప్ గ్రూప్‌లో మానసికంగా వేధించడంతో మనస్థాపానికి గురై అదే గ్రామంలోని తన ఇంట్లో ఈ రోజు ఉదయం 07:30 గంటలకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆరోపించారు ఈ ఫిర్యాదు ఆధారంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌తో పాటు మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో సమగ్ర విచారణ ప్రారంభించబడింది మా ప్రాథమిక దర్యాప్తులో చుక్కా రమేష్ ఆత్మహత్య చేసుకున్నట్టు తేలింది నిన్న అనగా తేదీ 02 సాయంత్రం సమయంలో పబ్లిక్ న్యూసెన్స్ అంశంపై డయల్ 100 ద్వారా ఫిర్యాదు అందిన వెంటనే పస్రా పోలీసు స్టేషన్ కు చెందిన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు అప్పటికే చుక్కా రమేష్ ఆల్కహాల్ సేవించిన స్థితిలో ఉన్నట్టు గుర్తించి అనంతరం పోలీసులు తిరిగి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు ఈ సందర్భంలో మృతుడిపై గతంలో ఎటువంటి కేసు నమోదు చేయడం జరగలేదు అని తెలియజేయడం జరుగుతుంది ఈ సందర్భంగా సోషల్ మీడియా గ్రూపుల్లో ముఖ్యంగా వాట్సాప్ వంటి కమ్యూనికేషన్ ప్లాట్‌ఫాంలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచిత పోస్టులు చేసే వారిపై అలాగే సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి రైతుల పక్షాన ధన్యవాదాలు

**- తెలిపిన శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్..**



**మల్యాల, జూలై 3(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమచేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి ,ప్రజా సేవకుడు శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్, అనంతరం వారు మాట్లాడుతూ.. రైతు కష్టం విలువ తెలిసిన ఏకైక నాయకుడు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.. గతంలో కూడా వారు రైతుల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారు అని ఇప్పుడు చొప్పదండి నియోజకవర్గ రైతుల కోసం రైతూభీమా, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను అర్హులందరికీ వర్తింపజేయడం, సకాలంలో పంటలకు నీటిని విడదల చేయడం, అదే విధంగా మిడ్ మానేరు భూనిర్వాసితులకు పరిహారం అందించడంలో మరియు నారాయణపూర్ రిజర్వాయర్ కు నిధులు సమకూర్చడం లో మేడిపల్లి సత్యం పాత్ర మరువలేనిది అని పేర్కొన్నారు.

# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్‌ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్‌ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్‌ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన



దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# అమెరికా ఆంక్షలపై అధ్యయనం

- **లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం**
- **వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్**

**వాషింగ్టన్,జూలై3:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్



సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్- అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

# నైరుతి ముఖం చాటేయడంతో ఆందోళన

- **రాయలసీమలో వేరుశనగాకు కష్టకాలం**

**విజయవాడ,జూలై3:** మరోమారు ఖరీఫ్‌పై నైరుతి తీవ్ర ప్రభావం చూపింది. పలు జిల్లాల్లో ఇప్పటికీ చినుకు జాడ లేదు. దీంతో పంటలు ఆలస్యం కవాడంతో పాటు, పలు జిల్లాల్లో వేసిన విత్తనాలు వట్టిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఎప్పటి కంటే కాస్తంత ముందుగా మే 26, 27 తేదీల్లో రాష్ట్రాన్ని పలకరించాయి. దీంతో వానలు పడతాయని, ఖరీఫ్ పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి. అంతలోనే రుతుపవనాలు సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తిరిగి వారం రోజులుగా రుతుపవనాల్లో కదలిక రావడంతోపాటు అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాల వలన కొద్దిపాటి వానలు కురుస్తున్నాయి. కాగా రుతుపవనాల ఆగమనంతో సీజన్ మొదటి నెల జూన్లో సాధారణ వర్షం పడటం మామూలే. కానీ వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలు వేసుకునే వారికి ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఎపిలో8 జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలంగాణలోనూ ఉత్తర, దక్షిణ జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. రాయలసీమలో వేరుశనగ రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా సబ్సిడీపై అందిస్తున్న విత్తనాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఇతర మెట్ట పంటల సేద్యం సైతం నెమ్మదిగానే కొనసాగుతోంది.ఈ మారు ఖరీఫ్ ప్రారంభంలోనే రాష్ట్రాన్ని వర్షాభావం వెంటాడుతోంది. జూన్ మాసంలో ఎనిమిది జిల్లాల్లో సాధారణస్థాయి కంటే తక్కువ వర్షం నమోదైంది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, దక్షిణాంధ్రలో పల్నాడు, నెల్లూరు, రాయలసీమలో అనంతపురం, కర్నూలు, నంద్యాల మినహా తతిమ్మా జిల్లాల్లో



వర్షాభావం నెలకొంది. ఆదిలోనే వర్షాభావం ఎదురుకావడంతో ఆయా ప్రాంతాల్లో పంటల సేద్యం దాదాపుగానిలిచిపోయింది. అల్లూరి, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల సగటు లెక్కల ప్రకారం వర్షాభావానికి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో సగటున సాధారణ వర్షం కురిసినట్లు కనిపిస్తో ంది. మొత్తం 26 జిల్లాలుండగా ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అత్యల్పం గా అన్నమయ్య జిల్లాలో 54.69 శాతం తక్కువ వర్షం పడింది. సాధారణం కంటే ఎక్కువ వర్షం తొమ్మిది జిల్లాల్లో కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో 70.72 శాతం ఎక్కువ వర్షం నమోదైంది. మిగతా తొమ్మిది జిల్లాల్లో సాధారణ స్థాయిలో వానలు పడ్డాయి. ఈ ఏడాది అనంతపురంలో సాధారణం కంటే ఎక్కువ వర్షం పడింది. జూన్‌లో లో ఆ జిల్లాలో మామూలుగా 41.85 మిమీ వర్షం పడాల్సి ఉండగా 54.73 మిమీ పడింది.

# ‘ఆంధీ వచ్చేసింది’

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న ‘హరి హర వీరమల్లు’ ట్రైలర్..



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘హరి హర వీరమల్లు’ సినిమా ట్రైలర్ విడుదలైంది. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన వీరమల్లు అనే యోధుడి పాత్రలో పవన్ పవర్‌ఫుల్‌గా కనిపించారు.
ట్రైలర్‌లోని భారీ యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. ఈ చిత్రంలో సనాతన ధర్మాన్ని కాపాడే వీరుడిగా, కోహినూర్ వజ్రాన్ని దక్కించుకోవడానికి మొఘలులను ఢీకొట్టే వీరమల్లుగా పవర్‌స్టార్ కనిపించనున్నారు. క్రూరమైన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ భయంకరంగా కనిపిస్తున్నారు. పవన్, బాబీల మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా “ఆంధీ వచ్చేసింది” అనే డైలాగ్ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. పవన్ రాజకీయ ప్రస్థానాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను ఈ డైలాగ్ గుర్తుచేస్తోంది. అలాగే “అందరూ నేను రావాలని దేవుడిని ప్రార్థిస్తారు.. కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకుంటున్నారు” అనే సంభాషణ కూడా ఆయన ప్రస్తుత ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయిందనే చెప్పాలి.
క్రిష్, జ్యోతి కృష్ణ ఈ చారిత్రక కథను భారీ హంగులతో తెరకెక్కించారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అందించిన నేపథ్య సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. పవన్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచవ్యాప్తంగా

# ఆకట్టుకుంటున్న ‘రామాయణ’ ఫస్ట్ గ్లింప్స్

రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి
దర్శకత్వం వహిస్తున్న నితీశ్ తివారీ
మూడు నిమిషాల నిడివితో వచ్చిన ప్రత్యేక వీడియో
సినిమాలోని కీలక పాత్రలను పరిచయం చేసిన చిత్రబృందం



భారతీయ సినీ పరిశ్రమలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘రామాయణ’ సినిమా నుంచి ఓ కీలక అప్డేట్ వచ్చింది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ రాముడిగా, ప్రముఖ నటి సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం నుంచి తాజాగా ఓ ప్రత్యేక గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రామాయణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు మరింత ఊతమిస్తూ, సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేసే ఉద్దేశంతో ఈ తొలి వీడియోను విడుదల చేశారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీత దేవిగా సాయి పల్లవి లుక్స్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.
భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. ఈ గ్లింప్స్ విడుదలతో సినిమా ప్రమోషన్లు అధికారికంగా మొదలైనట్టేనని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# మధ్యతరగతి కుటుంబం నేపథ్యంలో..

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వినాద్రి, బేబీ నేహా శ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి జుడా సంధ్య సంగీతాన్ని అందించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వివి వినాయక్ ముఖ్య అతిథిగా రఘు కుంచే, కేఎల్ దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ “ఈ చిత్రంలో నటించిన గౌతమ్ కృష్ణకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించి సతీష్ ప్రయాణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను”అని అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ “ఈ సినిమా గౌతం సినీ కెరీర్‌లో ఒక మంచి మైల్ స్టోన్ కావాలని కోరుకుంటున్నాను. ఈ సోలో బాయ్ చిత్రం ప్రేక్షకులందరికీ నచ్చుతుంది”అని పేర్కొన్నారు. దర్శకుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ%ా% “ఈ సినిమాలో గౌతమ్ కృష్ణ ఎంతో అద్భుతంగా నటించారు. అలాగే ఇద్దరు హీరోయిన్లు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారు” అని తెలిపారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ “మధ్యతరగతి కుటుంబంలో ఉండే ఎన్నో విషయాలు ఈ సినిమాలో ఉండబోతున్నాయి. దర్శకుడు నవీన్ కుమార్ ఈ సినిమాను మంచి అవుట్‌పుట్‌తో రూపొందించాడు”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్లు శ్వేత అవస్తి, రమ్య పసుపులేటి, అనిత చౌదరి, ఆట సందీప్, లిరిసిస్ట్ పూర్ణచారి పాల్గొన్నారు.

# అందరూ లీలగానే...అందుకే అవకాశాలు వదిలేసా!

కాంతార%-%తో వెలుగులోకి వచ్చిన కన్నడ బ్యూటీ సప్తమీగౌడ గురించి పరిచయం అవసరం లేదు. తొలి సినిమాలో నేచురల్ బ్యూటీతో అలరించింది. లంగావోణీ దుస్తుల్లో క్రేజీ బ్యూటీగా పాపులర్ అయింది. ‘కాంతార’ పాత్రలోనూ కాస్త బోల్డెనెస్ హైలైట్ అయింది. సహజంగా బోల్డ్ సన్నివేశాల్లో సౌత్ నటులు కనిపించడం చాలా అరుదు. సీన్ డిమాండ్ చేస్తే తప్ప అలాంటి ఛాన్స్ తీసుకోరు. ఆ రకంగా సప్తమీ గౌడ హైలైట్ అయింది. కాంతార హిట్ తర్వాత బాలీవుడ్..టాలీవుడ్ లో ఛాన్స్ లందు కుంది. ప్రస్తుతం తెలుగులో నితిన్ హీరోగా నటించిన తమ్ముడులో నటించింది. ఇదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. ఈ సినిమా సహా బాలీవుడ్ లో ధామా%లో నటిస్తోంది. ఇవిగాక కన్నడ సహా ఇతర పరిశ్రమాలో చాలా అవకాశాలు వదులుకున్నట్లు సప్తమీగౌడ రివీల్ చేసింది. కాంతార సక్సెస్ తర్వాత చాలా సినిమాల్లో హీరోయిన్ పాత్రలు వచ్చాయంది. కానీ అవన్నీ కూడా కాంతార తరహా పాత్రలనే పోలి ఉన్నాయని..ఆ కారణంగానే వదులుకున్నట్లు తెలిపింది. ఒకసారి చేసిన పాత్రను మళ్లీ చేయడం వలన ఉపయోగం ఏంటి? మహా అయితే పారితోషికం అందుకుంటాం. అంతకు మించి ఆ సినిమా ద్వారా తనకు వచ్చే గుర్తింపు అంటూ ఏదీ ఉండదని అభిప్రాయపడింది. సరిగ్గా అదే సమయంలో తమ్ముడు కథ తన వద్దకు రావడం..పాత్ర డిఫరెంట్ గా ఉండటంతో వెంటనే అంగీకరించినట్లు తెలిపింది. పాత్రకు సరిపోతానా? లేదా? అని లుక్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేసారు. నన్ను తప్ప మరో నటిని వాళ్లు కూడా చూడలేదు. ఈ పాత్ర కోసం గుర్రపు స్వారి నేర్చుకోవాలన్నారు. మొదట కాస్త భయమేసినా ధైర్యంగా నేర్చుకున్నానునని తెలిపింది. అలాగే %-%పుష్ప%-% సినిమలో రష్మికా మందన్నా పోషించిన శ్రీవల్లి లాంటి పాత్ర పోషించాలని ఉందంది. విభిన్నమైన పాత్రలు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయనని తెలిపింది.



# హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కి ఎంపికైన దీపిక పదుకొణె



ప్రముఖ నటి దీపికా పదుకొణెకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ఆమె హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు ఎంపికయ్యారు. ఈ మేరకు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమె ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటి దీపిక కావడం విశేషం. హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేసిన జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్ ఆడమ్స్, ఎమిలీ బ్లంట్ వంటి హాలీవుడ్ తారలతో పాటు దీపిక పేరు కూడా ఉండటంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు ఛాంబర్ ప్రకటించింది. కాగా, దీపికా పదుకొణె 2006లో సినీ పరిశ్రమలోకి ప్రవేశించగా, 2017లో రిటర్న్ ఆఫ్ గ్జాండర్ కేజ్‌తో హాలీవుడ్ తెరపై మెరిశారు. ప్రస్తుతం అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కలయికలో రానున్న బహుభాషా చిత్రంలో దీపిక నటిస్తున్నారు. దీని తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లోనూ నటించనున్నారు.